విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 13, డిసెంబరు 2023 4 పేజీలు

నాడు-నేడు పనులను త్వరగా పూర్తి చేయాలి-కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: మన బడి నాడు నేడు కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ యం. హరి నారా యణన్, అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉద యం జిల్లాకలెక్టర్ హరి నారాయణన్, నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్‌తో కలిసి స్థానిక దర్గమిట్టలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, బివి నగర్‌లోని కెఎన్ఆర్ మునిసిపల్ ఉన్నత పాఠశాలను, నవాబుపేటలో గల బివీస్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. మనబడి నాడు నేడు కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులను పరిశీలించి, వివరాలను సంబంధిత ప్రధానోధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలుతీసుకోవాలని అధికారులనుఆదేశించారు. ఈ కార్య క్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఎస్ఈ సంపత్ కుమార్, ఎపిఈ డబ్ల్యుఐడిసి ఈఈ శ్యాంసన్, డిప్యూటీడీఈవో ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిగిరిజన,మత్స్యకార కుటుంబానికి ఆర్థిక సాయం- మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రతి గిరిజన, మత్స్యకార కుటుంబానికి 2500ఆర్థిక సాయంఅందించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం వెంకటాచలం మండలం పూడిపర్తి,ఈదగాలి గ్రామాల్లో అసైన్మెంట్, ఎస్సీ కార్పొరేషన్ భూములు, చుక్కల భూముల లబ్ధిదారులకు మంత్రి పట్టాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మిచౌంగు తుఫాన్ ప్రభావంతో సర్వేపల్లిలోని మత్స్యకారులు, గిరిజనులు ఉపాధి లేక నష్టపోయారని, వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా, ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఈ మేరకు సర్వేపల్లి నియోజకవర్గంలోని 16 వేల గిరిజన, మత్స్యకార కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రూ. 2500 చొప్పున ఆర్థిక సహాయం, బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గంలో తుఫాన్ ప్రభావంతో ఇళ్లల్లోకినీరుచేరిన కుటుంబాలతో పాటు,ప్రతిఒక్క మత్స్యకార,గిరిజన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలుస్తున్నట్లు మంత్రి చెప్పారు.దశాబ్దాల రైతుల చిరకాల కోరికను నెరవేర్చాందశాబ్దాల రైతుల కలను సాకారం చేస్తూ, కోట్లాది రూపాయల విలువైన భూములకు సంపూర్ణ హక్కులు కల్పించి పట్టాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలకు కలిపి సుమారు 6691 మంది రైతులకు 8094 ఎకరాలకు పట్టాల పంపిణీ చేపట్టగా, అందులో ఒక్క సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని 5 మండలాల్లో 6610 మందికి 5,445 ఎకరాలకు పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పూడిపర్తి గ్రామంలో 270 మంది లబ్ధిదారులకు 358 ఎకరాల భూములకు, ఈదగాలి గ్రామంలో 242 కుటుంబాలకు

2లో

ఏపీలో 45.84 లక్షల కేసీసీ కార్డులు - రాజ్యసభలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బుధవారం పార్లమెంటులోని రాజ్యసభలో పలు అంశాలపై ప్రశ్నలు వేశారు. దేశంలో, రాష్ట్రాల వారీగా, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి జారీ చేయబడిన కిసాన్ క్రెడిట్ కార్డుల(కె.సి.సి) వివరాలు తెలియజేయాలని కోరారు. 2015-16లో 7.53 కోట్లుగా ఉన్న ఆపరేటివ్ కెసిసి ఖాతాల సంఖ్య 2021-22 నాటికి పశుసంవర్ధక మత్స్యకారులను చేర్చిన తర్వాత కూడా 7.13 కోట్లకు తగ్గింది వాస్తవమేనా,? అలా అయితే, దానికి గల కారణాలు రైతులకు మరిన్ని కిసాన్ క్రెడిట్ కార్డులను జారీ చేయడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు తెలియజేయాలని కోరారు. ఈ ప్రశ్నలకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయమంత్రి డా. భగవత్ కరద్ సమాధానాలు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఆపరేటివ్ కిసాన్ క్రెడిట్ కార్డులు (కెసిసి) 45,84,547 ఉన్నాయన్నారు. వీటి బకాయిలు మొత్తం 30 సెప్టెంబర్, 2023 నాటికి రూ. 60,576.14 కోట్లు అని తెలియజేశారు. పెరుగుతున్న ఎన్‌పీఏ కారణంగా, ఆపరేటివ్ కేసీసీ ఖాతాల సంఖ్య తగ్గిందన్నారు. 2015-16లో 7.527 కోట్ల ఖాతాలు ఉండగా 2019-20లో 6.528 కోట్లకు తగ్గిందన్నారు. 30 సెప్టెంబర్, 2023 నాటికి బ్యాంకులు, సంబంధిత శాఖలు, ఆపరేటివ్ ఒసీసీ ఖాతాల సంఖ్య 7.45 కోట్లకు చేరుకుందన్నారు. వీటి బకాయిలు 2015-16లో 5.78 లక్షల కోట్ల నుంచి 9.18 లక్షల కోట్లకు చేరిందని పేర్కొన్నారు. కేసీసీల సంఖ్యను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు. వ్యవసాయం, సహకారం రైతుల సంక్షేమ శాఖ, వ్యవసాయ మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ పథకం లబ్ధిదారులందరికీ ఈ పథకం వర్తింపజేయడానికి నిర్ణయించిందన్నారు. ఇదే సమయంలో ఫేజ్ -1 కింద సహకార బ్యాంకులు ద్వారా ఆర్ఆర్‌బి ద్వారా 2.57 లక్షల కేసీసీలు అందించబడ్డాయన్నారు. వీటి క్రెడిట్ పరిమితి రూ. 8,499.86 కోట్లుగా ఉందన్నారు. ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజీలో భాగంగా, ప్రభుత్వం రైతులకు కవరేజీని ప్రకటించిందన్నారు. పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో కేసీసీని అందించడానికి పాల సంఘాలు పాల ఉత్పత్తి కంపెనీలకు చెందిన 1.5 కోట్ల మంది పాడి రైతులు, 1 మత్స్యకారులకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందన్నారు. దీని ద్వారా 1.32 కోట్ల కేసీసీలు సహకార బ్యాంకులు, ఆర్ఆర్‌బి ద్వారా జారీ చేయబడ్డాయన్నారు. వ్యవసాయం, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా చేసిన డ్రైవ్‌లో పీఎం కిసాన్ లబ్ధిదారులకు 4.26 లక్షల క్రెడిట్ కార్డులను జారీ చేశామన్నారు. 19 సెప్టెంబర్ 2023న, ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి వ్యవసాయం, రైతుల సంక్షేమ మంత్రి ఆధ్వర్యంలో "ఘర్ ఘర్ కేసీసీ అభియాన్‌ని ప్రారంభించారని వివరించారు.

అభివృద్ధి సహకారానికి ఏడీఎఫ్ వేదిక : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

చాబోలు, వెంకటాపురం విద్యార్థుల కోసం బస్సు ఏర్పాటు

విశాలాంధ్ర -మర్రిపాడు : నియోజకవర్గ ప్రజలందరి సహాయ సహకారాలతో పార్టీలకు అతీతంగా అభివృద్ధే ధ్యేయంగా ఏర్పాటు చేసిన వేదికే ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం అని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధితో పాటు అందరం భాగస్వామ్యులై నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మంగళవారం మర్రిపాడు మండలం చాబోలు గ్రామంలో దుత్తలూరు మోడల్ పాఠశాలకు వెళ్లే చాబోలు, వెంకటాపురం విద్యార్థుల సౌకర్యార్థం ఏడీఎఫ్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన బస్సును ఆయన విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం ప్రారంభించి సంవత్సరం రోజులు పూర్తయిందని, ఈ వేదిక ద్వారా ఆత్మకూరు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమం గురించి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు విద్యా, వైద్యం, మౌళిక వసతుల కల్పన, ఉద్యోగ అవకాశాల కోసం నైపుణ్యాభివృద్ధి, రైతాంగం కోసం అవసరమైన సలహాలు, సూచనలు చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరంలో భాగంగా ఇప్పటి వరకు రూ.18 కోట్ల వరకు అందరి సహకారంతో అందచేశారని, ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ నిర్మాణం, సంగం ఐటీఐ కళాశాల, 100కు పైగా పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూంల ఏర్పాటు, ప్రతి పంచాయతీలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు ఇప్పటికే గుర్తించిన పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. మార్చిలోగా రూ.40 కోట్లు వరకు సహకారం అందిపుచ్చుకుని మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఏడీఎఫ్ ఏర్పాటుకు ఈ రోజు కార్యక్రమం ఒక చక్కటి ఉదాహరణగా నిలిచిందని, వెంకటాపురం, చాబోలు గ్రామాలలో ఉంటున్న విద్యార్థులు దుత్తలూరులోని మోడల్ పాఠశాలకు వెళ్లి చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్న సమయంలో బస్సు ఏర్పాటు చేయాలని కోరారన్నారు. ఏడీఎఫ్ ద్వారా గ్రామస్తుల సహకారంతో బస్సు ఏర్పాటు చేశామని తెలిపారు. దానికి అవసరమైన నెలవారీ ఖర్చులు గ్రామానికి చెందిన కృష్ణప్రసాద్, గ్రామస్తులు నిర్వహించేందుకు ముందు కొచ్చారన్నారు. ఇది ఏ పార్టీ, ఒక వ్యక్తి నడిపే వ్యవస్థ కాకుండా ప్రజలందరి సమిష్టి భాగస్వామ్యంతో నడుస్తుందని, ప్రజలందరూ ఏడీఎఫ్‌కు సహకారం అందించాలన్నారు. వైసీపీ నాయకుడు దుగ్గిరెడ్డి కృష్ణప్రసాద్ రెడ్డికిశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

సాగర్ మాల ప్రాజెక్టు ప్రభావంతో మత్స్యకారుల జీవనోపాధి మృగ్యం

రాజ్యసభలో బీద మస్తాన్ రావు ఉద్ఘాటన



విశాలాంధ్రబ్యూరో నెల్లూరు: సాగర్ మాల ప్రాజెక్టు వలన మత్స్యకారుల జీవనోపాధికి నష్టం నష్టం వాటిల్లే ప్రమాదముందని రాజ్యసభలో బీద మస్తాన్ రావు ఉద్ఘాటించారు. సాగరమాల ప్రాజెక్ట్ కారణంగా మత్స్యకారులు ఇతర సంబంధిత వర్గాల నిరుద్యోగం జీవనోపాధి నష్టాన్ని పరిశీలించడానికి ప్రభుత్వం ఏదైనా నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిందా అన్నారు. అలా అయితే, అటువంటి నిపుణుల కమిటీ/ పరిశోధన సిఫార్సులతో సహా వివరాలు తెలపాలన్నారు. కాకపోతే, దానికి గల కారణాలుబీ మత్స్యకారుల పునరావాసం/ పరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం ఏదైనా చర్యలు చేపట్టిందా అన్నారు. దీనిపై ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల మంత్రి శర్వానంద సోనోవాల్ స్పందించారు. ప్రాజెక్ట్ అభివృద్ధిలో భాగంగా,సంబంధిత ప్రాజెక్టుకు ప్రతిపాదకులు సామా జిక పర్యావరణ ప్రభావ మదింపు నివేదికను తయారు చేయడమే కాక, ప్రతిపాదిత ప్రాజెక్ట్ ప్రభావాన్ని అంచనా చేయబడుతుందని తెలిపారు. ప్రాజెక్టుల అమలు సమయంలో తీర ప్రాంతంలోని మత్స్యకారుల జీవనోపాధికి విఘాతం కలగకుండా సాగరమాల పథకం అమలు జరుపుతామని మంత్రి శర్వానంద సోనోవాల్ హామీ ఇచ్చారు.

దేశీయ సహజవాయువు ధరపై సూటిప్రశ్న

గత రెండు సంవత్సరాలలో దేశీయ సహజ వాయువు ధరల పెంపు వివరాలుబీబిదేశంలో నివసించే సామాన్య ప్రజలపై పెరుగుతున్న సహజవాయువు భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు చేపట్టిం దా అని అలా అయితే, దాని వివరాలుకాకపోతేదానికిగల కారణాలు ఏమిటి? అని ప్రశ్నించారు. దానికి పెట్రోలియం సహజ వాయువు రాష్ట్ర మంత్రి రామేశ్వర్ సమాధానం ఇస్తూ ఏప్రిల్ 2021 నాటికి 1.79 డాలర్లు కాగా నవంబర్ 2023 నాటికి 9.12 డాలర్లకు దేశీయ సహజ వాయువుల ధరలు పెరిగాయని తెలిపారు పెరుగుతున్న సహజ వాయువు భారాన్ని దేశంలో నివసించే సామాన్య ప్రజలపై తగ్గించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని చెప్పారు. 2013-14లో సుమారుగా 250% గృహ వాయువుకు విద్యుత్ కేటాయింపుల నుండి ఇతర ప్రాధాన్యత లేని రంగాల నుండి మళ్లించడం, గృహ వాయువుతో పాటుగాసీఎన్‌జీ (రవాణా) పీఎన్‌జీ (డొమెస్టిక్) విభాగాల అవసరాన్ని తీర్చడానికి సహజవాయువును వాడుటకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. దేశీయ సహజవాయువు ధరల మార్గదర్శకాలు కూడా ప్రభుత్వం సవరిం చిందని తెలిపారు.

ప్రతిగిరిజన,మత్స్యకార కుటుంబానికి ఆర్థిక సాయం- మంత్రి కాకాణి

(మొదటి పేజీ తరువాయి)

328 ఎకరాల భూములకు శాశ్వత హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. పార్టీలకతీతంగా అర్హత గల పేద రైతులందరికీ భూములను పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షలకు పైగా కుటుంబాలకు ఈ పట్టాలను పంపిణీ చేస్తున్నామన్నారు. భూములు సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు సంపూర్ణ హక్కు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశంగా వివరించారు. దశాబ్దాల చుక్కల భూముల సమస్యకు ఒకే ఒక్క జీవోతో పరిష్కారం చూపిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. సుమారు వందేళ్ళ అనంతరం రాష్ట్రంలో భూముల రీ సర్వే జరుగుతుందని, రైతుల భూములకు ఖచ్చితమైన హద్దులు చూపించి, శాశ్వతంగా వివాదాలు లేని భూమిని రైతులుగా అందించడమే లక్ష్యంగా భూముల రీ సర్వేకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. రీసర్వేలో ఎక్కడైనా పొరపాటు జరిగితే వెంటనే సరిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతి అడుగులోనూ అన్నదాతకు మేలు చేసే కార్యక్రమాలే చేపడుతున్నట్లు వివరించారు. అనంతరం లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. గిరిజనులకు బియ్యం, నిత్యావసరాలు, రైతులకు విత్తనాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరేష్, స్థానిక ప్రజాప్రతినిధులు వేమారెడ్డి శ్యామ్ సుందర్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి, మందలవెంకటశేషయ్య, కోదండ రామిరెడ్డి, దక్కిలి రమణయ్య, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు, రైతులు పాల్గొన్నారు.

బోగోలు మండలంలో ముగిసిన ప్రజావేదిక

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలో గతసంవత్సరం ఏప్రిల్ నుండి ఈఏడాది మార్చి వరకు జరిగినమహాత్మాగాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం పనులపై సామాజిక తనిఖీ బృందం తనిఖీలునిర్వహించిమంగళవారం ప్రజా వేదిక ఏర్పాటుచేయడం జరిగింది కార్యక్రమానికి జిల్లానీటి యాజమాన్యసంస్థపథక సంచాలకుడుడి.వెంకట్రావు ప్రిసిడింగ్ అధికారిగా విచ్చేసిఆడిట్ బృందంఅభియోగములను పరిశీలించి65857రూపాయలను సిబ్బందికిరికవరీ విధించాడు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ సంవత్సరంరోజులుపాటు మండలంలోని 16 గ్రామపంచాయతీలలో 1422 పనులకుగానుఆరుకోట్ల36లక్షల రూపాయలుఖర్చు చేయడం జరిగిందన్నారు పైపనులలోవివిధ కారణాలచేతవాలంటీర్లకుక్షేత్ర సహాయకులకు రికవరీ విధించడం జరిగిందన్నారు పైకార్యక్రమంలో అంబుడ్స మాన్ వెంకటరెడ్డి జిల్లా విజిలెన్స్ అధికారి సురేష్ బాబు సీనియర్ క్వాలిటీకంట్రోల్ అధికారి వేణుగోపాల్ కావలిక్లస్టర్ సహాయ పథకసంచాలకులు మృధుల బోగోలుమండలపరిషత్ అభివృద్ధిఅధికారి వెంకటసుబ్బారావు ఏపీవో శ్రీనివాసులు తోపాటుసామాజిక తనిఖీబృందంప్రజాప్రతినిధులు మద్దిబోయిన వీరరఘు ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు

సెంచరీ ప్యానల్స్ ఆధ్వర్యంలో చుట్టుగుంటలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :బద్వేల్ సమీపంలో ఉన్న సెంచరీ ప్యానెల్స్ ఆధ్వర్యంలో కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని చుట్టుగుంటలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కంపెనీ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ సెంచరీ ప్యానెల్స్ ద్వారా ఈ ప్రాంతంలో మూడు వేల ఎకరాల్లో జామాయిల్ సాగు రైతులకు రెండు రూపాయల సబ్సిడీతో నాణ్యమైన మొక్కలను అందచేస్తున్నట్లు తెలిపారు. మా కంపెనీకి ప్రతిరోజు 2 000 టన్నుల జామాయిల్ కర్ర అవసరమవుతుందని ధరలు డిమాండ్ ఉంటే మార్కెట్ కు అనుగుణంగా కొనుగోలు చేస్తామని డిమాండ్ లేకున్నా టన్నుకు 3600 రూపాయలకు తక్కువ కాకుండా రైతులకు చెల్లించి కొనుగోలు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో సెంచరీ కంపెనీ ప్రతినిధులు రమణ, విశ్వనాథరెడ్డి, కృష్ణ సందీప్, రమేష్ రెడ్డి, కృష్ణ, రైతు ప్రతినిధులు కంద్రా చినమాలకొండయ్య, కంద్రా మాల్యాద్రి, ఏ. శ్రీహరి తదితర్రులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో చురుకుగా ఆర్కాట్ కుమార్

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ :ప్రకృతి విపత్తులకు గురైన బాధితులకు, సమాజంలో నిరాశ్రయులుగా జీవించే వారికి నేనున్నానంటూ, తన శక్తికి మేర సేవ చేస్తానంటూ, పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న సేవాదుత్పరుడు, నవ నిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు ఆర్కాట్ కుమార్, బాధితులకు సేవలందించడంలో చురుకుగా పాల్గొంటూ నిమగ్నమవుతున్నారు. ప్రకృతి విపత్తులకు నిరాశ్రయులైన పలువురు బాధితులకు బియ్యం, కంది పప్పు, పచ్చనగపప్పు, మినప పప్పు, చింతపండు, ఉప్పు, పలు నిత్యవసర సరుకులు, కూరగాయలు అందిస్తూ తాను ఉన్నానంటూ ఆదుకోవడం పరిపాటి. బాధితులకు పోషకాహారాన్ని అందిస్తూ చేయూతగా నిలుస్తున్నారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ లు, మార్కెట్ సమీపంలో, పలు కూడళ్ళ, రోడ్ల పక్కన నిద్రిస్తున్న వాళ్లకు దుప్పట్లు, మహిళలకు చీరలను, ఆహారపు పట్లాలను అందిస్తూ ఆయన అందిస్తూ సేవా దుక్పథంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన పలు స్వచ్ఛంద సేవా సంస్థల, ట్రస్ట్ ల నిర్వాహకులు కుమార్ ను చిరు సత్కారాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలు, పుష్పగుచ్చాలతో సత్కరించారు. ముఖ్యంగా సినీ హీరో సుమన్ చేతుల మీదగా రుద్రమదేవి మెమొంటో, ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారని సమాచారం.

నవ నిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు ఆర్కాట్ కుమార్..

ఒక మనిషికి సహాయం చేయడం అంటే ఏదో ఒక పూట అన్నం పెట్టడం ఒక్కటే కాదు. వారికి కూడా ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో పలు ప్రయత్నాలు చేస్తున్నాను. ముఖ్యంగా నేటి సమాజంలో పురుషులకు ఉపాధి కరువైంది. స్త్రీ, పురుషులు ఇద్దరు కలిసి పని చేసుకుంటే కుటుంబ పోషణ గడిచే పరిస్థితి ఏర్పడింది. నా శక్తికి మేర నన్ను సహాయం కోరి వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తున్నాను. పలువురికి ఉపాధి కల్పించేందుకు త్వరలో కుటీర పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేస్తున్నాను. నిరుద్యోగంతో ఇబ్బందులు పడుతున్న వారికి ఉపాధి కల్పించి నా వంతు సహాయంగా సేవ చేసేందుకు ప్రయత్నం చేయనున్నాను.

ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేద్దాం : ఎంపీడీఓ

విశాలాంధ్ర-ఆత్మకూరు : రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించిన సచివాలయ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీఓ సమావేశం నిర్వహించారు. ఈ నెల 15వ తేది నుండి సచివాలయ పరిధిలో క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డి క్రీడల పోటీలు నిర్వహించాల్సి ఉండడంతో ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని అన్నారు. క్రీడాల్లో పాల్గొనడానికి రిజిస్ట్రర్ చేసుకున్న అందరూ పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని కోరారు. మైదానాలు ఆటలకు అనువుగా ఉండే విధంగా చదును చేయాలని సూచించారు. గ్రామాల్లో అందరికి తెలిపి ఉత్సాహపూరిత వాతావరణంలో క్రీడలు నిర్వహించాలని సూచించారు. సర్పంచ్ లు, ఎంపీటీసీ, వార్డుసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించి తగిన ఏర్పాట్లు చేయాలని టోర్నమెంట్ నిర్వహించాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో నిలిచిన తపాలా సేవలు

విశాలాంధ్ర-ఆత్మకూరు : తమసమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామీణ తపాల శాఖ సిబ్బంది సమ్మె బాట పట్టణంతో ఆత్మకూరు గ్రామీణ ప్రాంతాల పరిధిలో తపాల సేవలు పూర్తి స్థాయిలో నిలిచిపోయాయి. తపాల యూనియన్లు ఏఐజి డిఎస్యు, ఎన్యుజిడిఎస్ ల సంయుక్త పిలుపు మేరకు ఆత్మకూరు పరిధిలోని బ్రాంచిపోస్ట్ కార్యాలయాల సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. ఆత్మకూరులోని ప్రధాన కార్యాలయం ఆవరణలో నిరవధిక సమ్మెకు దిగారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ తపాలా సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమకు సివిల్ సర్వెంట్ హెూదా కల్పించడంతో పాటు 12,24,36 సంవత్సరాల సీనియారిటీప్రకారం ఇవ్వాలని జిడిఎస్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. పరిమిత పని గంటల పేరుతో తమకు రావాల్సిన అన్ని హక్కులను కాలరాస్తున్నారంటూ జిడిఎస్, నేతలు ఆరోపించారు. జిడిఎస్ సమ్మెతో గ్రామీణ ప్రాంతాల్లో అన్నిరకాల తపాల సేవలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

తుఫాను సాయం అందచేత

విశాలాంధ్ర-ఆత్మకూరు : మిచౌంగ్ తుఫాను వర్షాలతో ఇబ్బందులు పడిన ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లిలోని పలు కుటుంబాలకు మంగళవారం వైఎస్సార్సీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు తుఫాను సాయం అందచేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకులు ఆంద్రా సుబ్బారెడ్డి, వార్డు కౌన్సిలర్ దగుమాటి శివారెడ్డిలు తుఫాను సాయం కింద ప్రతి కుటుంబానికి రూ.2500 నగదు, 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందచేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిలు తుఫానుతో ఇబ్బందులు పడిన ప్రజలందరిని ఆదుకున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఫోటో 12ఎటికె03 : తుఫాను సాయం అందచేస్తున్న దృశ్యం

జగనన్న చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని తెలపండి

విశాలాంధ్ర-ముత్తుకూరు :రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వారికి వివరించాల్సిన బాధ్యత వాలంటరీల పై ఉందని ఎంపీపీ గండవరపు సుగుణ, మండల సచివాలయాల గృహసారుదుల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్ లు. మంగళవారం సచివాలయాల అభివృద్ధి సంక్షేమ పట్టిక ఆవిష్కరణ కార్యక్రమం మండలంలోని వల్లూరు సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాలంటీర్లు రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ఇంటింటికి వెళ్లి తెలియజేస్తూ, లబ్ధిదారుల ఆలోచనలు ఎలా ఉన్నాయి అన్న విషయాన్ని కూడా వారిని తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పర్ల కొండ ప్రతాప్, సచివాలయ గృహ సారధి చెమ్ గారెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. అలాగే మంగళవారంతో మండలంలోని 16 సచివాలయాల అభివృద్ధి సంక్షేమ పట్టిక ఆవిష్కరణ కార్యక్రమాలు పూర్తయ్యాయి.

జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావలి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని నెల్లేపల్లి సచి వాలయం లో వెలుగోను గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలని కార్యక్రమంలోసీఎంఅయిన తరు వాత పేద ప్రజల కోసం ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలు గురించి డిస్లే బోర్డు ఏర్పాటు చేసిన అనంతరం సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు తెలియజే సారు. ఈకార్య క్రమంలో రాపూరు మండలం వైకాపా కన్వీనర్ పాప కన్ను దయాకర్ రెడ్డి రాపూరు మండలవ్యవసాయ మండలి చైర్మన్, ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థాన పాలకవర్గ మాజీ చెర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి,మండల జెసిఎస్ ఇంచార్జీ లక్ష్మీ నారాయణ రెడ్డి,వైస్ యం పీపీ పోలం రెడ్డి పెంచలరెడ్డి, ఎంపి డిఓ అప్పాజీ, వైఎస్ఆర్సీపినేతలుపెనుబర్తి స్థానికులు లీలామేహన్ రెడ్డి, రాంకూరు స్థానికులు దుగ్గిరెడ్డి నరసింహా రెడ్డి తెగచర్ల, బొడ్డు మధుసూ ధన రెడ్డి,గెడ్డం రమణారెడ్డి,శ్రీధర్ రెడ్డి, మనోహర్ రెడ్డి,నాయకు లు,కార్యకర్తలు, అధి కారులు పాల్గొన్నారు.

పాఠశాలలు తనిఖీ

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని అశ్వినిపురం, మహిమలూరు ఎల్ ఆర్ పల్లి ఉర్దూ ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి షేక్ ఖాజామొహిద్దిన్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటిల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రభుత్వం ఉర్దూ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అన్ని సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యనందిస్తుంద న్నారు. సమ్మెటివ్ అసిస్టెంట్ 1 పరీక్షలు జరిగే తీరును, విద్యార్థుల సామర్థ్యాలను గమనించి ఉర్దూ పాఠశాలల్లో ఉర్దూ బాషను అభివృద్ధి చేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు. టాపర్స్ తో సెల్ఫీ ప్రోగ్రాం అర్థ వార్షిక పరీక్ష డిసెంబర్ 16 శనివారం షెడ్యూల చేయడంతో పలు సూచనలు అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

బాబుష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీలో నాగేశ్వరావు

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ :కందుకూరు 7వ వార్డు విక్కిరాలపేట రోడ్డు, విజయ బాలాజీ కళ్యాణ మండపం తూర్పు ఏరియాలో, ఇంటింటికి తిరుగుతూ పార్టీ మేనిఫెస్టోను వివరించిన పార్టీ నాయకులుఆయా ప్రాంతాల్లో బురదమయంగా మారిన మట్టి రోడ్లు, సైడ్ కాలువలు నిర్మించకపోవడం, ఇళ్లచుట్టూ మురుగునీరు నిల్వ ఉండడంపై నాగేశ్వరరావు ఎదుట గోడు వెళ్ళబోసుకున్న స్థానికులు. గత ఎన్నికల సమయంలో ఇవన్నీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి, తరువాత ఈ వైపు కన్నెత్తి చూడలేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ఓట్లకోసం తమ ఇళ్లకు వస్తే గట్టిగా నిలదీస్తామని తెలిపారు. రోజంతా కష్ట పడుతున్నా ఇంటి ఖర్చులకు కూడా సరిపోవడం లేదని, ఈ ప్రభు త్వం.. సంక్షేమ రూపంలో గోరంత ఇచ్చి కొండంత లాగేసుకుం టుందని పలువురు పేద ముస్లిం కుటుంబాల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాది నుంచి సంక్షేమ పథకాల్లో కోత పెడుతున్నారని వాపోయారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరి పాలన మొత్తం డొల్ల అని, పైకి మంచి వాడిలా నటిస్తూ, బెదిరించి సర్వం దోచుకుంటున్నాడని విమర్శించారు. ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ లేదని విమర్శించారు. కందుకూరును పెద్ద ఎత్తు న అభివృద్ధి చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే చెప్పుకోవటం విడ్డూరంగా ఉందని, ఈ ప్రాంతంలో అభివృద్ధిని ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఈసారి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబు నాయుడు చెప్పినట్టుగానే మినీ మేనిఫెస్టోను అమలు చేసి, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు గౌస్ బాషా, రూబీ, ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

డాక్యుమెంట్ పోయినది

డాక్యుమెంట్ నెం: 3818/2014 సర్వే నెంబరు 2158-1, 2163లో గల 33.33 అంకణముల ప్లాట్‌కు సంబందించినది. ఈ ప్లాట్ నెల్లూరు టీట్-1, సత్యనారాయణపురం ప్లాట్ నెం:411కు సంబంధించిన డాక్యుమెంట్ జిరా క్స్ తీసుకొనే నిమిత్తం పోవుచుండగా, కొండయ పాళెం గేటు ప్రాంతంలో మిస్ అయినవి. కనుక ఎవరికైన దొరికితే క్రింది నెంబరుకు ఫోన్ చేయగలరు. 8919767435

కల్లూరి రాజశేఖర్‌రెడ్డి

s/o కల్లూరి సుబ్బారెడ్డి

సమస్యల పరిష్కారానికి ఎన్‌ఎంయూ ధర్నా

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఏపిఎస్ఆర్టీసి డిపోలో ఎన్ఎంయు రెండు రోజుల ధర్నాలో బాగంగా మంగళవారం మొదటి రోజు ధర్నా నిర్వహించినట్లు నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్యదర్శి ఎవి రమణ య్యతెలియజెసారు. ఈ సంద ర్భంగా రమణయ్య మాట్లాడుతూ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు రెండు రోజులు ధర్నాలో భాగంగా తొలిరోజు మంగళవారం రాపూరు డిపోలో రెడ్ బ్యాడ్జిలతో ధర్నా చేపట్టామన్నారు. రీజనల్ కార్యదర్శి జానవేంకటేశ్వ మాట్లా డుతూ1/2019సర్కులర్ అమలుచెయ్యాలన్నారు. 2017 పిఆర్‌సి ఆరియర్స్ వెంటనే చెల్లించాలని ఓటి, ఎన్ఓ అలవెన్సులు జీతంలో కలిపి ఇవ్వాలని, కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. టి భాస్కర్ మాట్లా డుతూ అందరు కలిసి కట్టుగా ఉండాలన్నారు. అలా ఐతేనే సమస్యలు పరిస్కార మవుతాయని చెప్పారు. బుధవారంకూడా ధర్నా వున్న దని, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కార్యదర్శి ఎవి రమణయ్య పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కె.నరసయ్య, ఏవి బాబు జిల్లా జాయింట్ సెక్రటరీ ఆర్. సుబ్బయ్య, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొ న్నారు.

నేడు రాపూరుకు నేదురుమల్లి, మేరిగ రాక

విశాలాంధ్ర-రాపూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భూమి లేని నిరుపేదల కోసం చేపట్టిన భూ పంపిణి రాపూరు మండలం లోని పేదల కోసం భూపంపిణీ, ఫ్రీ హెూల్డ్ అసైన్ మెంట్ పట్టాల పంపిణీ కోసం రాపూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగే కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిటిడేవల్మెంట్ బోర్డు చైర్మన్, తిరుపతి జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజక వర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, శాసన మండలి సభ్యులురాపూరు స్థానికులు మేరిగా మురళి ధర్ రాపూరు వ్యవసాయ మా ర్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ పాప కన్ను మధుసూదన్ రెడ్డి రానున్నారు. కార్య క్రమానికి మండలంలోని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అందరూహాజరై కార్యక్రమాన్ని జయప్రదంచేయాలని మండల వైఎస్ ఆర్ సిపి అధ్యక్షులు పాపకన్ను ద యాకర్ రెడ్డి,మండల జెసిఎస్ ఇంచార్జీ దండొలు లక్ష్మీనారయ ణరెడ్డి తెలియజేసారు.

వైకుంఠ ఏకాదశి, ధనుర్మాసం ప్రారంభం

టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో సలహా మండలి సభ్యుల సమావేశం ఢిల్లీలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ నెల 17 నుంచి ప్రారంభమయ్యే ధనుర్మాసం సందర్భంగా నిర్వహించే ప్రత్యేక పూజలు, న్యూఇయర్ వేడుకలు, అనంతరం వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా ఉత్తర భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న టీటీడీ ఆలయాల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమాలు పూర్తిగా విరాళాల ద్వారానే నిర్వహించాలని, టీటీడీ నిధులు వినియోగించకూడదని నిర్ణయించారు. గత ఏడాది నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మండలి ఛైర్ పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఇతర అనేక అంశాలపై సమీక్షించి మండలి సభ్యుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు.

ఉలవపాడు చేరిన రాముని అక్షింతలు

విశాలాంధ్ర - ఉలవపాడు : అయోధ్యలోని భవ్య రామమందిర నిర్మాణం వద్ద నుంచి పవిత్రమైన శ్రీరాములువారి అక్షింతలు మండల కేంద్రం ఉలవపాడులోని వేణుగోపాల స్వామి సన్నిధికి చేరాయి. వాటి వితరణ కార్యక్రమం ఈ నెల 20వ తరీఖున వేణుగోపాల స్వామి సన్నిధిలో నిర్వహిస్తు న్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం అన్ని పంచాయతీ పరిధిలో ఉన్న గడప గడప అందచేయనట్లు నిర్వహకులు తెలిపారు.

విడవలూరులో విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర- విడవలూరు: తుఫాను కారణంగా దెబ్బతిన్న నారుమడులు రైతులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన విత్తనాలను మండలం వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య, సమక్షంలో మాజీ కోవూరు %ూ. వీ. జ% చైర్మన్ పుండ్ల అచ్యుత్ రెడ్డి, మండల వైయస్సార్సీపీ కన్వీనర్ బెజవాడ గోవర్ధన్ రెడ్డి , గౌరవాధ్యక్షులు నవీన్ రెడ్డి, చేతుల మీదుగా రైతులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అచ్యుత్ రెడ్డి మాట్లాడుతూ 1638 అనే వరి రకం 80 శాతం సబ్సిడీతో ప్రభుత్వం రైతులకు ఇస్తుందన్నారు. మండలంలో మొత్తం 500 బ్యాగుల విత్తనాలు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో వోలు విఏఏవో అరుణమ్మ, మురళి, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

అసైన్మెంట్ పట్టాల రైతన్నలకు పూర్తి హక్కులు కల్పించడం మరో చరిత్ర

విశాలాంధ్ర-జలదంకి: అసైన్మెంట్ భూములు కలిగి సాగు చేసుకుంటున్న రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్ర అధ్యాయంలో మరో చరిత్ర అని చోడవరం వైఎస్ఆర్సిపి నాయకులు వల్లం రెడ్డి నరసారెడ్డి అన్నారు. ఒక్క జీవోతో జగనన్న నిరుపేదల జీవితాలలో ఆనందం నింపారని, అలాంటి జగనన్నను మరలా రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసుకుందామని చోడవరం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం చోడవరం గ్రామంలోని అసైన్మెంట్ పొలాలు కలిగిన రైతన్నలకు, ఆ భూములపై పూర్తి హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా రైతన్నలు పొలాలు చేసుకుంటున్నా కూడా వారికి చేసుకుని తినే దానికే తప్ప ఆ భూములపై ఎలాంటి హక్కులు ఉండేవి కాదన్నారు. కష్టం వచ్చినా, నష్టం వచ్చినా, అనారోగ్యం పాలైనా ,బిడ్డల చదువులకు అవసరమైనా ఆ పొలాలు తాకట్టు పెట్టుకోవడానికి కూడా ఉపయోగపడేది కాదన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగనన్న ఎంతో ముందు చూపుతో వ్యవహరించి 20 సంవత్సరాలుగా సాగుబడి చేసుకుంటున్న రైతన్నలందరికీ ఆ భూములపై పూర్తి హక్కులు కల్పించడం హర్షించదగిన విషయం అన్నారు. పట్టాలు పొందిన ప్రతి రైతు కళ్ళల్లో ఆనందం చూస్తున్నానని నర్సారెడ్డి అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రికి ఏమి చేసి రుణం తీర్చుకోవాలంటూ లబ్ధిదారులు చెబుతుండడం తనకెంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఏ ఒక్క లబ్ధిదారుని వద్ద నుంచి ఒక్క పైసా కూడా తీసుకోకుండా పట్టాలు అందజేసిన రెవిన్యూ అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జగనన్న ప్రభుత్వంలో పేదోడి కల నెరవేరిందని అన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని గెలిపించుకునేందుకు ప్రజలందరూ తమ ఓటు హక్కుతో అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. వీఆర్వో మాలకొండయ్య ,వీఆర్ఏలు పాల్గొన్నారు.

వరి నాట్లు దెబ్బతిన్న రైతులకు సరైన విత్తనాలివ్వాలి

విశాలాంధ్ర -మనుబోలు: జిల్లాలో కోరినట్టు దెబ్బలకు వాతావరణానికి అనుకూలం చేతనాలు వడ్లను మాత్రమే ఇవ్వాలని జిల్లా బిజెపి నేత గోల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూబయట షాపులలో విత్తనాల ఒడ్లు కొనుగోలు చేసిన రైతులకు 80 శాతం సబ్సిడీ వర్తింప చేయాలన్నారు. తుఫాన్ ప్రభావంతో జిల్లాలో30 వేల ఎకరాలలో వరి నార్లు దెబ్బతిన్నాయని,ప్రస్తుతం వర్షాలు కురిసినందువలన నెల్లూరు జిల్లాలో 3,00,000 ఎకరాలలో వరి సాగుబడి చేయనున్నారు.

రాష్ట్రంలో విత్తనాలు వడ్లు కొరత ఉందికాబట్టి. బయట రాష్ట్రాల నుండి తీసుకువచ్చే సీడ్ జిల్లా వాతావరణం కు సరిపడే విత్తనాలనే ఆర్ బి కే లా ద్వారా అందించాలన్నారు. రైతులు ఎకరానికి పదివేల రూపాయలు చొప్పున పెట్టుబడి పెట్టి నష్టపోయి ఉన్నారు. వారికి ఆర్ధిక సహాయం కూడా అందించాలని డిమాండ్ చేశారు.

కొనసాగుతున్న అంగన్వాడీ సమ్మె

విశాలాంధ్ర - ఉలవపాడు : అంగన్వాడిల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టు కేంద్రాలు, మండల కేంద్రాల్లోని అన్నీసెంటర్లలో సమ్మె చేసి అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఆందోళన చేపట్టారు. అందులో భాగంగా ఐసీడీఎస్ ఉలవపాడు ప్రాజెక్టు కార్యాలయం వద్ద గుడ్లూరు ఉలవపాడు లింగసముద్రం మండలాల అంగన్వాడి వర్కర్లు, ఆయాలు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నార్ను..అంగన్వాడి సమస్యలను పరిష్కారం చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా మొండిగా వ్యవహరిస్తుందని ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి యూనియన్ నాయకులతో చర్చించి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు, గుడ్లూరు, లింగ సముద్రం మండలాల అధ్యక్ష కార్యదర్శులు సెక్టార్ లీడర్లు సి. హెచ్.ఇందిరావతి,కత్తి. బుజ్జమ్మ,బి.మార్తమ్మ, పర్రే తిరుపతమ్మ,,ఎస్.కె.పద్మజ,గీత, కామాక్షి, యం. తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులోకి వెళ్లిరావాలంటే వినియోగదారులకు ఇబ్బందులు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం బద్దివోలు గ్రామంలో బ్యాంక్ రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉందని గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పోలూరు శ్రీనివాసులు వాపోయారు. మంగళవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ ఈ సమస్యపై పంచాయతీ కార్యదర్శి ఈఓపిఆర్డి సర్పంచ్లకు తెలియజేసిన పరిష్కారం కాలేదని తెలిపారు. ఐదు గ్రామాల ప్రజలు బ్యాంకుకు వచ్చి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా తమ ప్రహరీ గోడ ఈ వర్షాలకి కూలే అవకాశాలు ఉన్నాయంటూ ఆరోపించారు. ఐదు గ్రామాల ప్రజలు బ్యాంకుకు ప్రతిరోజు వచ్చి వెళ్తున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి నోచుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మంత్రి కాకాని గారు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని బురదమయంగా మారిన కాలువ లను కూలెందుకు సిద్ధంగా ఉన్న ప్రహరీ గోడను చూపుతూ మీడియా ముఖంగా వాపోయారు.

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-వలేటివారిపాళెం: మండల పరిషత్ కార్యాలయంలో "ఆడుదాం ఆంధ్ర " కార్యక్రమం గురించి ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ మెంబెర్స్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్సులకు కార్యక్రమ వివరాలు తెలియజేశారు. క్రీడా మైదానాలు, స్పోర్ట్స్ కిట్స్, ఏర్పాట్లు గురించి ప్రజా ప్రతినిధులతో కూడా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీడీఓ, తహసీల్దార్, సర్పంచులు,పీడీలు, పంచాయతీ కార్యదర్సులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నష్టపోయిన పేదలను ఆదుకోండి

విడవలూరు-విశాలాంధ్ర: తుఫాను కారణంగా నష్టపోయిన పేద కుటుం బాలను ఆదుకోవాలని కోవూరు నియోజకవర్గ జనసేన నాయకులు గురుకుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన విడవలూరు తాసిల్దార్ కార్యా లయంలో విలేకరులతో మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా గ్రామాలను నీరు చుట్టుముట్టడంతో పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని అలాగే పంట పొలాల్లో పోసిన నారుమడులు నాటిన పైర్లు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. నష్టపోయిన కుటుంబాలను రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు శ్రీనాథ్ నాయకులు ,శ్రీధర్ అల్తాఫ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై క్షేత్రస్థాయి పరిశీలన

విశాలాంధ్ర - ఉలవపాడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై సబ్ కలెక్టర్ శోభిక క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఆట స్థలాల గుర్తింపు తదితర విషయాలపై మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆడుదాం ఆంధ్ర నిర్వహణకు సంబంధించి కొన్ని సూచ నలు చేశారు. మండల పరిధిలో ఏర్పాటు చేసిన తొమ్మిది గ్రౌండ్లలో ఉన్న సాధారణ, ఏమైనా మరమ్మత్తులు ఉన్నట్ల యితే త్వరితగతిన పూర్తి చేయాలని ప్రతి సచివాలయ పరిధిలో రిజిస్టర్ అయిన ఆటగాళ్ల యొక్క సమాచారాన్ని ఆన్లైన్ ద్వారా మరల రిజిస్ట్రేషన్ చేసి ఆఫ్లైన్లో ప్రతి సచివాలయంలో నూటికి నూరు శాతం ఆటల్లో పాల్గొని ఆటగాళ్ల పేర్లు, ఫోన్ నెంబర్లతో కూడిన నివేదిక సమర్పించాలన్నారు. అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యదర్శులను, సర్పంచులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎంపీడీవో చెంచమ్మ ఎమ్మార్వో బ్రహ్మయ్య. సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు: విజయవాడ తాడేపల్లిలో తన కార్యాలయంలో, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను తూర్పు రాయల సీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏపీ జిఈ ఎఫ్ చైర్మన్కాకర్ల వెంకటరామిరెడ్డి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలతో ఉద్యోగులుతమసమస్యలను గురించి చర్చించారు. అనంతరం ఉపాధ్యాయల సమస్యలను పెద్దలకు వివరిస్తానని తెలిపారు.

మండల అధికారులతో ఆర్డిఓ సమావేశం

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై నెల్లూరు ఆర్డీవో మౌలాల మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు సలహాలు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రను విజయవంతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయి మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్ర పోటీలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు.

తుఫాను బాధితులకు నెల్లూరు రెడ్ క్రాస్ సేవలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు రామమూర్తి నగర్ 45 డివిజన్లోని రైల్వే ట్రాక్ పక్కన నివసిస్తున్న 52 నిరుపేద తుఫాను బాధితులకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు, బియ్యం, వంటపాత్రలు, బెడ్ షీట్స్, టార్పాలిన్ పట్టలు ,పంపిణీ చేశారు. బాధితులకు మేమున్నామన్న భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద్, మలిరెడ్డి కోటా రెడ్డి, నేతాజీ సుబ్బారెడ్డి, చామర్తి జనార్ధన్ రాజు, వాకాటి విజయ కుమార్ రెడ్డి, డిజాస్టర్ కన్వీనర్ టి. భాస్కర్ రెడ్డి, మోర్గ్ కన్వీనర్ సాయిరాం, జూనియర్ రెడ్ క్రాస్ కో-కన్వీనర్ కె.సురేఖ, స్టాటిస్టిక్స్ సెంటర్ కో-కన్వీనర్ యన్. బలరామయ్య నాయుడు, కో-కన్వీనర్ ఏ.వి. రమణయ్య, డిజాస్టర్ కమిటీ సభ్యుడు కరీముల్లా, జిల్లా కో-ఆర్డినేటర్ గంటా వెంకట రవికుమార్‌రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు రెడ్ క్రాస్ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. మంగళవారం నెల్లూరు రామ్మూర్తి నగర్ 45వ డివిజన్ రైల్వే ట్రాక్ పక్కన నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు,బియ్యం, టార్పాలిన్ పట్టలు, వంట పాత్రలు, బెడ్ షీట్స్,హైజీన్కిట్స్,అందజేశామని చెప్పారు.

పాఠశాలపై కూలిన చెట్టు..పట్టించుకోని అధికారయంత్రాంగం

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం ముద్దిమూడి గ్రామంలో ప్రాథమిక పాఠశాల పై తుఫాన్ తికిడికి చెట్టు వాలి పడింది .వారం రోజులు గడుస్తున్న ఇంత వరకు అధికారులు పట్టించుకోకపోవడంపై పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారు. అంతేకాకుండా పాఠశాల విద్యార్థులు కూడా భయాందోళనకు గురవుతున్నారు. పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు చెట్టు వాలి వారం రోజులు గడుస్తున్న పట్టించుకోకపోవడం పై సర్వత్రా విమర్శలు వసున్నాయి. అంతేకాకుండా పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందంటూ కూడా ఆరోపణలు చేస్తున్నారు. డ్రైనేజీ బురదమయంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదు. కాలువలు నిండి బురదని నీరు రోడ్లు మీద చేరుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రతిసారి వర్షం కురిసినప్పుడల్లా ఈ సమస్య తలెత్తుతుంది. కేవలం అధి కారులు ముందు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి నెలకొంటుంది అంటూ పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ఇకనైనా ముద్దుమూడిలో వాలిన చెట్టును తొలగించి, అదేవిధంగా పారిశుధ్యాన్ని శుభ్రం చేయవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

వాటర్ ప్లాంట్లను పరిశీలించిన అధాని సీఈవో

విశాలాంధ్ర- ముత్తుకూరు: మిచాంగ్ తుఫాన్ కారణంగా కృష్ణపట్నం పంచాయతీ పరిధిలోని దెబ్బ తిన్న ఆర్వో ప్లాంట్లను మంగళవారం అధాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జి జె రావు,ఆడాని ఫౌండేషన్ కృష్ణపట్నం పోర్ట్ సిఎస్ఆర్ బృందం కలిసి పంచాయతీ పరిధిలోని ఆర్కాట్ పాలెం, రాంనగర్, పంచాయతీ కేంద్రంలోని శుద్ధినీటి జలాల ప్లాంట్లను పరిశీలించారు. అలాగే త్వరలో కృష్ణపట్నం గ్రామం లో ప్రారంభించనున్న ఆర్గానిక్ ఫార్మింగ్ వర్మి కంపోస్ట్ తయారీ యూనిట్, సేంద్రీయ ఎరువులు, పురుగుమందుల యూనిట్, ప్రణాళికలను ఉప సర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లకు అవగాహన కల్పించారు. ఇతర గ్రామపంచాయతీ అధికారులు అదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్, ఏ ఎఫ్ లు చేస్తున్న పనిని సీఈవో పరిశీలించి పని తీరుపై సిబ్బందిని అభినందించారు. కృష్ణపట్నం పంచాయతీ క్లీనింగ్ లో భాగంగా బ్లీచింగ్ పౌడర్ చల్లడం, క్లీనింగ్ చేయడం వంటి కార్యక్రమాలలో సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి సులువైన మార్గాలను కూడా తమ సంస్థ పంచాయితీకి తెలియజేస్తుందని సీఈవో తెలిపారు. అలాగే కృష్ణపట్నం గ్రామంలోని శుద్ధి నీటి ప్లాంట్ల నుండి నిరంతరాయంగా నీటి సరఫరా చేయాలని జలామృతం కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే వాటర్ ప్లాంట్ చుట్టూ ఫెన్సింగ్ వేయాలని గ్రామస్తులు ఆయన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు, స్థానికులు మస్తాన్, వంశీకృష్ణ, రాజేష్, రంజన్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడీల ఆందోళనకు జనసేన మద్దతు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: అంగన్ వాడీ వర్కర్స్ పిడి కార్యాలయం ఎదుట చేస్తున్న నిరవధిక సమ్మె కు మద్దతుగా జనసేన పార్టీ తరఫున జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పాల్గొన్నారు. అంగన్వాడీ తల్లుల న్యాయమైన కోరికలు తీరే వరకూ తోడుగా ఉండి వారి సమస్యను అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళతామన్నారు. ఎన్నికల ముందు అంగన్వాడి అక్క చెల్లెళ్లకు పక్క రాష్ట్రాల కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ జీతం ఇస్తానన్న జగన్ మాట తప్పడం అలవాటే కాబట్టి మరొకసారి మాట తప్పాడన్నారు. పక్క రాష్ట్రంలో ఇప్పటికే 14,500 ఇస్తుండగా మన రాష్ట్రంలో ఎటువంటి పెంపు లేకుండా11, 500 మాత్రమే ఇస్తున్నారు.మొన్న అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి దాదాపుగా 18 వేల రూపాయలకు పెంచే ప్రయత్నంలో ఉన్నారని తెలిపారు. అంగన్వాడి తల్లుల న్యాయమైన కోరిక గౌరవ వేతనాలు అక్కర్లేదు. కనీస వేతనాలు ఇప్పించండి రాత్రనకా పగలనకా సేవలు

అందిస్తున్న వారితో కనీసం మాట్లాడడానికి కూడా ఆలోచిస్తున్న జగన్ ప్రభుత్వం సిగ్గుమాలిన చర్యల్ని తిప్పి కొట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు కనీసం 26 వేల రూపాయలు జీతం ఇవ్వాలని ఉందని గుర్తు చేశారు. కనీస వేతనాల అమలు చేయలేని సీఎంకు మరొక ఛాన్స్ఇవ్వకండని పిలుపు నిచ్చారు.

ఆంజనేయ స్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : నెల్లూరులోని సంతపేట ఆంజనేయ స్వామి ఆలయంలో సోమవారం కార్తీకదీపోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శివలింగాన్ని ప్రతిష్టించారు. భక్తులు స్వయంగా శివలింగానికి అభిషేకాలు చేశారు. కార్తీకదీపోత్సవాన్ని ఆలయ పాలకమండలి చైర్మన్ చందోలు సతీష్ కుమార్ ప్రారంభించారు. భక్తులు తరలివచ్చి ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించారు. కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కొణిదల సుధీర్, ఆలయ పాలక మండలి మాజీ చైర్మన్ గంధం సునీల్, ఆలయ పాలకమండలి సభ్యులు తాళ్లూరు రవికుమార్, రజనీ కుమార్, శ్రీకాంత్, ప్రశాంతి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

మనుబోలు భద్రకాళి సమేత వీరభద్రస్వామి కల్యాణం

విశాలాంధ్ర- మనుబోలు: కార్తీక మాసం పురస్కరించుకుని మాసశివరాత్రి సందర్భంగా స్వామి కళ్యాణం వీరశైవ ఆగమ ప్రకారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ కళ్యాణ దాతలగా భాగవతల విజయ రాఘవేంద్ర ,శైలజమ్మ గూడూరు పెంచలయ్య జ్యోతి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వందలాది భక్తులు స్వామి కళ్యాణంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు దిగిన అంగన్ వాడీలు

విశాలాంధ్ర-ఆత్మకూరు : తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు ఆత్మకూరు ఐ సి డి సి ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట ఆత్మకూరు ప్రాంత అంగన్వాడి వర్కర్స్ నిరవధిక సమ్మెకు సిద్ధమయ్యారు. సమ్మెకు వెళ్తున్నట్లు ప్రభుత్వానికి అల్టిమేట్ అందజేసిన ప్రభుత్వం చర్చలకు పిలిచి తమ సమస్యలు పరిష్కరించే దిశగా స్పందించకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు మంగళవారం నుండి నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు అంగన్వాడి కార్యకర్తలు తెలిపారు.. ఆత్మకూరు పట్టణంలోని ఐసిడిసి ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి పలు మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడీ టీచర్స్ ఆయాలు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెలో పాల్గొన్నారు.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం అందించాలని పని భారం తగ్గించాలని పలు డిమాండ్లను పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ సమ్మె చేపట్టారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమ్మెలో భాగంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సి ఐ టి యు మండల కార్యదర్శి కొండమూరి హాజరత్తయ్య, పట్టణ సి పి ఎం పట్టణ కార్యదర్శి కె. డేవిడ్ రాజు, జిల్లా కౌలు రైతు సంఘ ఉపాధ్యక్షుడు లక్ష్మిపతి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కమిటీ ప్రధాన కార్యదర్శి పి. రాధ, సెక్టార్ లీడర్లు కె. రమణమ్మ, ఆర్. సుప్రజ, ఎస్ విజయమ్మ, ఏ. మస్తానమ్మ, పి. పద్మావతి, జి. శ్రీదేవి, విజయలక్ష్మి, విజయమ్మ, పుష్పకళ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, వేణు మాధవి, జమీల, ఆత్మకూరు, ఏ ఎస్ పేట, సంగం, చేజర్ల మండలాల అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

భూ సమస్యలను తక్షణం పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో ఆత్మకూరు నియోజకవర్గ సమస్యలపై శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ఆర్డీవో, తహసిల్దార్లతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగానిర్వహించుచున్నజగనన్నకుచెబుదాం,గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో వచ్చిన రెవిన్యూ పరమైన అర్జీలను పరిష్కరించుటకు అన్ని విధాలా కృషి చేయాలన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఏమేరకు అమలు చేశారో మండలాల వారీగా సమీక్షించారు. నిర్దేశించిన వ్యవధిలోపు అన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. నోషనల్ ఖాతాలను ప్రారంభించుటకు ప్రతిపాదనలు తయారు చేయడం, ఖాతా తెరచుటకు సమస్యలున్న గ్రామాలను గుర్తించి పరిష్కరించాలన్నారు. సాదాబైనామ, ఇనామ్ భూములు, మొదలగు భూసంబంధ సమస్యలను పరిష్కరించుటకు రెవిన్యూ అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో పనిచేయాలన్నారు. అదేవిధంగా సాగు బడిలో ఉన్న భూమికి అర్హతల మేరకు హక్కు కల్పించుటకు చర్యలు తీసు కోవాలన్నారు. భూ సంబంధ

సమస్యలు పరిష్కరించే క్రమంలో క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు. ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలో రెండవ విడతలో ముడు వేల ఎకరాలకు పైగా చుక్కల భూముల సమస్యను పరిష్కరించినందుకు జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాద్, ఆత్మకూరు ఆర్డీవో మధులత , జిల్లా ల్యాండ్ సర్వే సెటిల్మెంట్ అధికారి హనుమాన్ ప్రసాద్, వివిధ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

కోడూరుపాడులో తుఫాను బాధితులకు సాయం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కోడూరుపాడులో తుఫాను బాధితులకు ఆర్థికసాయం, నిత్యవసర సరుకులు 2,500లు నగదు, 25 కేజీల బియ్యం, కందిపప్పు నూనె ఎర్రగడ్డలు, కూరకాయలు, బాధితులకు అందజేశారు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మిచాంగ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వం ఆర్థిక సహాయంతోపాటు, బియ్యం, కూరకాయలు, నిత్యవసర సరుకులను అందించడం జరిగింది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవతో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఆర్థిక సహాయాన్ని, అవసరమైన నిత్యవసరకులు, బియ్యం తదితర వస్తువులను బాధిత ప్రజలకు మంగళవారం అందజేశారు.నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్‌తో కలిసి తుఫాను బాధితులకు ప్రభుత్వం నుండి మంజూరైన 2,500ల నగదు,25 కేజీల బియ్యం, ఒక్కొక్క కేజీ చొప్పున కందిపప్పు, కూరకాయలు, ఎర్రగడ్డలు, వంటనూనె తదితర నిత్యవసర సరుకులను బాధితులకు పంపిణీ చేశారు. డివిజన్ కార్పొరేటర్ జానా నాగరాజు గౌడ్, కోడూరు కమలాకర్ రెడ్డి, లేబూరు పరమేశ్వర రెడ్డి, లక్ష్మీ నర్సారెడ్డి, మధు, నాపా సుబ్బారావు, మౌలాలి, యనమల హరి, తమ్మి శ్రీనివాసులు, తాసిల్దారు సోమ్లు నాయక్,ఆర్ ఐ వెంకటేశ్వర్లు, సచివాల సిబ్బంది, వాలంటీర్లు, తుఫాను బాధితులు తదితరులు పాల్గొన్నారు.